సాక్షి
గ్రేటర్ వరంగల్
(హనుమకొండ - వరంగల్)

శనివారం | 10 | ఆగస్టు | 2024



'పొలం బాట'తో సత్ఫలితాలు
రైతుల సమస్యలు నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలిస్తోందని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి తెలిపారు. - 8లో▸



ఆదివాసీ పరిశోధనలపై దృష్టి పెట్టాలి
విద్యార్థులు ఆదివాసీ పరిశోధనలపై దృష్టి సారించాలని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి సూచించారు. - 8లో▸

వాతావరణం
గరిష్టం/కనిష్టం 33°/26°

జిల్లాలో ఉదయం వాతావరణం సాధారణంగా ఉంటుంది. మధ్యాహ్నం కాస్త ఎండ ఉండి, రాత్రి సమయంలో అక్కడక్కడా చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

నాగరుద్రుడిగా శ్రీరుద్రేశ్వరస్వామికి అలంకరణ



హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని శివాలయంలో బారులుదీరిన భక్తులు, పుట్టలో పాలు పోస్తున్న మహిళలు





వరంగల్ ఎంజీఎం వద్ద గల రాజరాజేశ్వరీ దేవాలయంలో వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు, వ్రతంలో భక్తురాలు





వరలక్ష్మీ నమోస్తుతే.. నమో నాగమయ్యా

ఒకవైపు నాగుల పంచమి, మరోవైపు వరలక్ష్మీ వ్రతాలు.. శ్రావణమాసం తొలి శుక్రవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరంగల్ ఎంజీఎం వద్ద గల రాజరాజేశ్వరీ దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వ్రతాలు పూర్తిచేసుకుని వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. వరంగల్‌లోని ఉర్సు నాగమయ్య దేవాలయంలో, హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని శివాలయంలో నాగుల పంచమి సందర్భంగా స్వామి వారికి పూజలు చేశారు. పుట్టలు, నాగపడిగెలకు పాలు పోసి నైవేద్యాలు సమర్పించారు. నాగేంద్ర సహస్రనామాలతో ప్రార్థించారు. - హన్మకొండ కల్చరల్

న్యూస్‌రీల్

12న పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

రామన్నపేట: వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 12న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులో ఖాళీగా ఉన్న 7 సీట్ల భర్తీకి ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు కళాశాల ఆవరణలో సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యే విద్యార్థులు పాలిసెట్ ర్యాంక్ కార్డు, ఆధార్ కార్డు, ఎస్సెస్సీ మెమో, స్టడీ సర్టిఫికెట్, టీసీ, క్యాస్ట్ సర్టిఫికెట్లు ఒరిజినల్ కాపీతో పాటు ఒక కాపీ జిరాక్స్ తమ వెంట తీసుకొని రావాలని సూచించారు.

రైల్వే వ్యాగన్ పీఓహెచ్ షెడ్ తనిఖీ

కాజీపేట రూరల్: కాజీపేట మండలం అయోధ్యపురం–మడికొండ గ్రామ శివారులో నిర్మిస్తున్న కాజీపేట రైల్వే వ్యాగన్ పిరాడికల్ ఓవరాలింగ్ (పీఓహెచ్) షెడ్‌ను శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ (పీసీఎంఈ) మధుసూదన్‌రావు తనిఖీ చేశారు. వ్యాగన్‌షెడ్ తనిఖీలో భాగంగా పీసీఎంఈ వ్యాగన్‌షెడ్‌లో నిర్మిస్తున్న పనుల్ని తనిఖీ చేసి షెడ్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వ్యాగన్‌షెడ్ హాల్‌లో పీసీఎంఈ రైల్వే అధికారులతో సమావేశమై వ్యాగన్‌కు సంబంధించిన పలు విషయాలపై రైల్వే అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌వీఎన్ఎల్ జీఎం మురళీకృష్ణ, రాయన్‌పాడ్ సీఅండ్‌డబ్ల్యూ శ్రీనివాస్, సికింద్రాబాద్ హెడ్‌క్వార్టర్ సీఅండ్‌డబ్ల్యూ ఎస్ఎస్ఈ సుధాకర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



వరంగల్ క్రైం: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. సీపీ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ పరేడ్ మైదానం పరిసరాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేశ్‌కుమార్, ఏసీపీలు అనంతయ్య, విజయ్‌కుమార్, ఆర్‌ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం

మడికొండ: పరిసరాల పరిశుభ్రతను అందరూ పాటిస్తేనే ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శుక్రవారం మడికొండలోని సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమానికి కమిషనర్ హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీటీసీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అదనపు డీసీపీ రవి, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, ప్రతాప్, ట్రెయినీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

అవస్థల నడుమ ఆటలు

ఉరుస్తున్న ఇండోర్ స్టేడియం
- పాడవుతున్న ఉడెన్ కోర్ట్
- రెట్టలు వేస్తున్న పావురాలు, దుర్వాసనతో క్రీడాకారులకు ఇబ్బందులు



ఇండోర్ స్టేడియంలో తడిసిన ఉడెన్ కోర్ట్, మధ్యలో వర్షపు నీరు పడకుండా పెట్టిన బకెట్లు



స్టేడియం లోపల పావురాలు వేసిన రెట్టలు



డీఎస్‌ఏ ఇండోర్ స్టేడియం ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

వరంగల్ స్పోర్ట్స్: అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఇండోర్ స్టేడియం నిర్వహణ లోపంతో పాడవుతోంది. జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాల్సిన షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు శిథిల దశకు చేరుకుంది. చిన్నపాటి వర్షానికే ఉరుస్తోంది. విలువైన టేకుతో చేసిన ఉడెన్ కోర్ట్ తడిచి విరిగిపోతోంది. కోర్ట్ మధ్యలో ఉడెన్ విరగడంతో క్రీడాకారుల శిక్షణకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. అసౌకర్యాల నడుమ క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ కష్టతరంగా మారింది. 2006లో ఈ స్టేడియాన్ని నిర్మించగా.. ఇందులో బ్యాడ్మింటన్, రెజ్లింగ్, జూడో, కబడ్డీ, హ్యాండ్‌బాల్ వంటి ఇండోర్ పోటీలు నిర్వహిస్తుంటారు.

ఉరుస్తున్న ఇండోర్

ప్రతి నెల శిక్షణ కోసం ఫీజులు వసూలు చేస్తున్న డీఎస్‌ఏ అధికారులు క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంపై తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. వర్షాకాలం చిన్నపాటి వర్షానికే కోర్ట్ మధ్యలో ఉరుస్తుంది. దీంతో ఉడెన్ కోర్ట్ పాడవకుండా బకెట్లు పెట్టి శిక్షణను కొనసాగిస్తున్నారు. కాగా.. ఇప్పటికే 30 శాతానికి పైగా ఉడెన్ కోర్ట్ పాడయ్యింది. ఉడెన్ విరిగి మధ్య మధ్యలో గుంతలు పడడంతో క్రీడాకారుల సాధనకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. కలెక్టర్ తన నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఆనిధులతో మరమ్మతులు చేసినట్లు క్రీడాధికారులు చెబుతున్నారు.

దుర్వాసన..

వందల సంఖ్యలో పావురాలు స్టేడియం లోపల ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. వాటి నుంచి వచ్చే వ్యర్థాలతో ఉడెన్ కోర్ట్ కంపుకొడుతోంది. పావురాలు రెట్టలు వేస్తుండడంతో క్రీడాకారులకు ఊపిరి తీసుకోవడం కష్టంగా మారింది. పావురాల బెడద నుంచి క్రీడాకారులకు విముక్తి కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆ దిశగా కనీస ప్రయత్నాలు చేయడం లేదు.

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి..



రెండేళ్లుగా ఇండోర్ స్టేడియం ఉరుస్తూనే ఉంది. ఈ సమస్యకు తోడు పావురాల రెట్టలతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇండోర్‌లోని గాలి బయటికి వెళ్లేందుకు ఎగ్జిట్ ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి. స్టేడియం ఎదుట గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో దోమలు వ్యాపిస్తున్నాయి.

- బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ షటిల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు

పావురాల రెట్టలతో శ్వాసకోశ వ్యాధులు



పావురాలు, అవి విసర్జించే వ్యర్థాలతో శ్వాసకోశ వ్యాధులు వస్తాయి. రెట్టల దుర్వాసన పీల్చుకోవడం వల్ల జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, నిమోనియా, ఛాతి నొప్పి కూడా వస్తాయి. అలాగే కొనసాగితే ఒక్కోసారి మనిషి చనిపోయే ప్రమాదం ఉంది. పిల్లలకు వీలైనంత దూరంలో పావురాలను ఉంచాలి.

- శ్రీకాంత్, జనరల్ ఫిజీషియన్, వరంగల్

ప్రతిపాదనలు పంపించాం..



క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ, మెరుగైన వసతి కోసం నూతన భవనం, క్రీడా సామగ్రి, ఇతర సౌకర్యాల కోసం రూ.14 కోట్లతో ప్రతిపాదనల్ని ప్రభుత్వానికి అందజేశాం. అందులో రూ.2 కోట్లతో ఇండోర్ స్టేడియం రూపురేఖలను మార్చేందుకు ప్రతిపాదనలు రూపొందించాం.

- గుగులోత్ అశోక్‌కుమార్, జిల్లా యువజన, క్రీడల అధికారి, హనుమకొండ

కొత్త మాస్టర్ ప్లాన్‌పై తర్జనభర్జన

- పరిష్కారం దిశగా 'ఎల్ఆర్ఎస్'
- కలెక్టర్ల పర్యవేక్షణలో ముందుకు..



వరంగల్ అర్బన్: లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారానికి కసరత్తులు ప్రారంభమయ్యాయి. దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వరంగల్, హనుమకొండ కలెక్టర్లు, బల్దియా కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారులు సన్నాహాలు వేగిరం చేశారు. అందుకోసం క్షేత్రస్థాయిలో దరఖాస్తుల స్క్రూటినీ, స్థలాల వెరిఫికేషన్ కోసం రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లకు ఎల్–1గా నియమించనున్నారు. ఎల్–2గా సిటీ ప్లానర్, ఎల్–3గా కమిషనర్ దరఖాస్తులు పరిశీలించనున్నారు. కలెక్టర్ పర్యవేక్షించనున్నారు. అందుకోసం సీజీజీ ద్వారా ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేశారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో వేగంగా పరిష్కారించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) తర్వాత వరంగల్‌కు అత్యధికంగా 99,283 దరఖాస్తుల వచ్చాయి. అందులో 10 వేలకు పైగా దరఖాస్తుల్ని గతేడాది క్షేత్రస్థాయిలో సర్వేయర్లు చేశారు. ప్రస్తుతం వీటిపై ఎలా ముందుకు సాగాలనే సమాలోచనలు చేస్తున్నారు. అంతేకాకుండా కొత్త మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందలేదు. ఆయా ప్రాంతాల్లో ఎలా పరిగణనలోకి తీసుకొని క్లియర్ చేయాలని తర్జనభర్జన పడుతున్నారు. త్వరలో కలెక్టర్లు, కమిషనర్, టౌన్ ప్లానింగ్ 'కుడా' ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ అధికారులు సమన్వయ సమావేశం కానున్నట్లు సమాచారం. కొత్త మాస్టర్ ప్లాన్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఎక్కువ మొత్తంలో దరఖాస్తులకు పరిష్కారం లభించనుంది. లేకపోతే దరఖాస్తులు చాలా మేరకు తిరస్కరణకు గురికానున్నాయి. సందేహాల నివృత్తి కోసం రాష్ట్ర టౌన్ ప్లానింగ్, కలెక్టర్లతో బల్దియా టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు. వారం రోజుల్లో దరఖాస్తుల పరిష్కారం ప్రక్రియ కొలిక్కి రానున్నట్లు సమాచారం.

నేడు విద్యుత్ అంతరాయం

హన్మకొండ/హసన్‌పర్తి: నగరంలో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలసముద్రం సబ్ స్టేషన్ ప్రాంతంలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు, గోపాల్‌పూర్, కేయూసీ, యాదవనగర్, న్యూశాయంపేట, మచిలీబజార్, ఆర్ఈసీ, సోమిడి, మడికొండ, రాంపూర్ సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో, వడ్డేపల్లి సబ్ స్టేషన్ ప్రాంతంలో ఉదయం రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ శెంకెశి మల్లికార్జున్ తెలిపారు. స్టేషన్ రోడ్, అజాంజాహి మిల్స్, ఖిలా వరంగల్, గొర్రెకుంట, ఉర్సు, శంభునిపేట, పోతన, కేఎంసీ, దేశాయిపేట, ఏనుమాముల సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 10.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. కే.సీ.క్యాంప్, రామారం, భీమారం, కోమటిపల్లి, భద్రకాళినగర్, చింతగట్టు, ఎర్రగట్టుగుట్ట, కిట్స్ ఏరియా, హసన్‌పర్తి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

కళాక్షేత్రం పనులు పూర్తి చేయండి



కళాక్షేత్రం పనుల్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, 'కుడా' చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి

నయీంనగర్: కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయడానికి సత్వర చర్యలు చేపట్టాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్ని కలెక్టర్ ప్రావీణ్య, 'కుడా' చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కళాక్షేత్రం ఆడిటోరియం, పెయింటింగ్, టైల్స్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫ్యాబ్రికేషన్, ఆర్ట్ గ్యాలరీ, ఇతర పనుల్ని కలెక్టర్ పరిశీలించి వాటి పురోగతికి సంబంధించిన వివరాల్ని అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, వాటర్ ట్యాంకులు, వాటి సంబంధిత పనుల్ని పకడ్బందీగా, ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. నిర్మాణ పనుల రోజు వారీ పురోగతి వివరాలను తెలపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో 'కుడా' సీపీఓ అజిత్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంతోనే ఆరోగ్యం

మేయర్ గుండు సుధారాణి



ర్యాలీలో పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

హసన్‌పర్తి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని మేయర్ గుండు సుధారాణి అన్నారు. 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం 56వ డివిజన్ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమానికి మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. స్వచ్ఛదనం–పచ్చదనంతోనే పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో భాగంగా చివరి రోజు రెండువేల మొక్కలు నాటినట్లు ఆమె తెలిపారు.

మొక్కలు నాటితేనే అనుమతివ్వాలి..

'పక్క రాష్ట్రాల్లో మొక్కలు నాటితేనే ఇళ్లకు అనుమతిస్తున్నారు. ఇక్కడ కూడా ఆ నిబంధన తీసుకురావాలి' అని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. తొలుత ప్రధాన రహదారి వెంట మొక్కలు నాటారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్ సునీల్, మణీందర్‌నాథ్, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్‌బాబు పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



మాట్లాడుతున్న బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

హన్మకొండ: హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో రావు పద్మ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ 112వ మన్ కీ బాత్ కార్యక్రమంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జాతీయ పండుగగా జరుపుకోవాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు తిరంగ యాత్ర, ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడం, మహనీయుల విగ్రహాలు, స్మారక చిహ్నాల వద్ద పరిశుభ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమాల్ని ప్రజలు విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, డాక్టర్ కాశీప్రసాద్, గురుమూర్తి శివకుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గండం గట్టెక్కలే..!

ఆన్‌లైన్ ఆటంకాలు దాటని రైతు రుణమాఫీ
- 'డేటా నాట్ ఫౌండ్' లిస్టులో పలువురు..
- 'మూడో విడత'కు దూరంగా 39 సంఘాల్లోని 715 మంది సభ్యులు



సాక్షిప్రతినిధి, వరంగల్: ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకానికి అర్హులైన పలువురు రైతులు దూరంగా ఉన్నారు. ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటి, రెండో విడతల్లో 2,08,077 మంది రైతులకు రూ.1,506.50 కోట్ల రుణమాఫీ కావాల్సి ఉండగా.. ఇంకా సుమారు 20,123 మంది రైతులకు చెందిన ఖాతాల్లో రూ.152 కోట్ల వరకు జమకాలేదు. ఇందులో చాలా మంది రైతులకు రుణమాఫీ అయినట్లు ప్రభుత్వం నుంచి మెసేజ్ (ఎస్ఎంఎస్) వచ్చినప్పటికీ రుణమాఫీ కాలేదు. మూడో విడతలోనూ ఉమ్మడి జిల్లాలోని పలు సహకార సంఘాల పరిధిలో చోటుచేసుకున్న పొరపాట్లు రైతులకు శాపంగా మారనున్నాయి.

ఓ వైపు సాంకేతిక కారణాలు.. మరోవైపు కార్యదర్శుల నిర్లక్ష్యం..

మొదటి, రెండు విడతల్లో సాంకేతిక కారణాలు రైతుల రుణమాఫీకి అడ్డంకిగా మారగా, మూడో విడతకు రుణాలకు వివరాలు సకాలంలో ఆన్‌లైన్ చేసి ప్రభుత్వానికి నివేదించడంలో పలువురు కార్యదర్శుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా 95 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్) ఉండగా.. 39 సహకార సంఘాల్లో రూ.లక్ష లోపు నుంచి రూ.2 లక్షల వరకు రుణం పొందిన 715 మంది రైతుల వివరాలు ఆన్‌లైన్ కాలేదు. ఒక్క జనగామలోనే 300కు పైగా ఉన్నారు. 2018 డిసెంబర్ 12వ తేదీ నుంచి 2024 డిసెంబర్ 9వ తేదీలోపు రుణాలు పొందిన వారికి రుణమాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. కానీ కొందరు కార్యదర్శుల నిర్లక్ష్యం వల్ల పలు సహకార సంఘాల్లోని 715 మంది రైతుల రుణ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. అర్హులైన తమకు రుణమాఫీ ఎందుకు కావడం లేదని సహకార సంఘాల చుట్టూ తిరిగి నిలదీయడంతో ఈ విషయం వెల్లడైంది. దీంతో హనుమకొండ, వరంగల్, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో సహకారశాఖ అధికారులు ఆరా తీశారు. రుణాలు తీసుకున్న సుమారు 715 మంది రైతుల్లో కొందరి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని, మరికొందరివి ఆలస్యంగా ఆన్‌లైన్ అయ్యాయని.. అందువల్లే రుణమాఫీ కాలేదని తేల్చారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కాజీపేట అర్బన్: నిరుద్యోగ బీసీ యువత నుంచి ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రాంకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీవీ.ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, ఒకేషనల్ కోర్సులు చేసిన నిరుద్యోగ యువతకు హైదరాబాద్‌లోని ఎల్బీ హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీలో వంద మందికి 90 రోజుల పాటు ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా రూ.4 వేలు స్టైఫండ్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీలోపు www.tgbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 040-24071178 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

క్లుప్తంగా

రేపు ఉచిత శిక్షణకు ప్రవేశపరీక్ష

విద్యారణ్యపురి : ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రేపు (ఆదివారం) ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకుడు డాక్టర్ కె.జగన్ మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాలలో పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. అభ్యర్థులు తమ హాల్టికెట్లను సంబంధిత వెబ్సైట్ హెచ్టీటీపీ//టీఎస్స్టడీసర్కిల్.కో.ఇన్లో ఉన్నాయని డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రవేశ పరీక్ష అనంతరం మెరిట్ ఆధారంగా ఉచిత శిక్షణకు ఎంపిక చేస్తారని ఆయన పేర్కొన్నారు.

'అనుమతిలేని కళాశాలల్లో ప్రవేశాలు పొందొద్దు'

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో అనుమతిలేని కళాశాలల్లో విద్యార్థులు ప్రవేశాలు పొందవద్దని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. డిగ్రీ ప్రవేశాలు పొందిన విద్యార్థులు సదరు కళాశాలలకు యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు ఉందా లేదా అని పరిశీలించుకోవాలన్నారు. కొన్ని కళాశాలలు పేరు, అడ్రస్, మేనేజ్మెంట్ను మార్చుకొని యూనివర్సిటీ అనుబంధంఉందని నమ్మించి ప్రవేశాలు చేపడుతున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. అలాంటి కళాశాలల్లో చేరే విద్యార్థులకు విశ్వవిద్యాలయానికి ఎలాంటి సంబంధం ఉండదన్నారు.

శిశువును విక్రయించిన తండ్రిపై కేసు

● కొనుగోలుదారుడిపై కూడా..

ఏటూరునాగారం : శిశువును విక్రయించినందుకు తండ్రిపై.. కొనుగోలు చేసిన సుధాకర్పై కేసు నమోదు చేసినట్లు ఏటూరునాగారం ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కలివేరు గ్రామానికి చెందిన జంపయ్య, తన భార్య లక్ష్మిని ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వచ్చి ప్రసవం చేయించాడు. అయితే అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్న ఆ దంపతులకు జూన్ 2వ తేదీన మరో ఆడశిశువు జన్మించింది. కాగా అప్పటికే పథకం వేసిన జంపయ్య వారం రోజుల తర్వాత రహస్యంగా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన వేల్పుల సుధాకర్కు రూ.15 వేల నగదు, పాత ద్విచక్ర వాహనం తీసుకొని విక్రయించాడు. దీంతో కొనుగోలు చేసిన సుధాకర్, జంపయ్యలపై ప్రొటెక్షన్ చిల్డ్రన్ యాక్ట్ 2015 ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. ప్రస్తుతం పాపను ఐసీడీఎస్ ములుగు ప్రాజెక్ట్ వారికి సంరక్షణ నిమిత్తం అప్పగించామని ఎస్సై తెలిపారు. పుట్టిన ఐదు రోజులకే పసిపాపను కన్న తండ్రే, తల్లికి తెలియకుండా విక్రయించిన విషయం ఆలస్యంగా వెలుగు చూడడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు బాధ్యులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వివరించారు.

'వందేభారత్' షెడ్యూల్లో మార్పు

కాశిబుగ్గ: వరంగల్ మీదుగా విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలు (20833/20834) షెడ్యూల్లో మార్పులు చేసినట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైలు నిర్వహణ కోసం ప్రస్తుతం ప్రతీ ఆదివారం సెలవు ఉండగా.. డిసెంబర్ 10వ తేదీ నుంచి ప్రతీ మంగళవారానికి మార్చినట్లు తెలిపారు.

పార్కింగ్.. పరేషాన్


వాహనాలు రాకుండా ఏర్పాటు చేసిన బారికేడు


గిరాకీ లేక ఖాళీగా కూర్చున్న వ్యాపారులు

బారికేడ్ల ఏర్పాటుతో వాహనాలకు నో ఎంట్రీ

● వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో ఉదయం పూట ఆటోలకు అనుమతి ఇవ్వాలి

వరంగల్ : వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో కనీస వసతులు లేవు.. మార్కెట్ నిర్మాణ సమయంలో రూపొందించిన ప్లాన్లో చుట్టూ కమీషన్ దుకాణాలు, మధ్యలో కవర్ షెడ్ (చిరు వ్యాపారులకు), ఖాళీ స్థలంలో వాహనాల పార్కింగ్ ఉంటుందని ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదించారు. కానీ కూరగాయల మార్కెట్లో డ్రైయినేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. రాజకీయ నాయకులు, మార్కెట్ కమిటీ నాయకుల అతి జోక్యం, అధికారుల ఉదాసీనతతో పాత మార్కెట్లో తక్కువగా ఉన్న చిల్లర వ్యాపారులు పుట్టుగొడుగుల్లా పుట్టుకు వచ్చారు. దీంతో ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేయకుండా మినీ హోల్సేల్, చిల్లర వ్యాపారులకు ప్లాట్లు కేటాయించారు. మార్కెట్లో వ్యాపారులు సుమారు 10–12ఫీట్ల వరకు దుకాణాలు పెట్టడంతో వాహనాలకు, వినియోగదారుల రాక పోకలకు ఇబ్బందిగా మారింది. పార్కింగ్ లేకపోవడం వల్ల కూరగాయలు తెచ్చిన వాహనాలు, కొనుగోలు చేసేందుకు వస్తున్న వినియోగదారులు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్లు చేయడాన్ని ఇటీవల మార్కెట్ను సందర్శించిన కలెక్టర్ పర్యవేక్షించి వాహనాలు లోపలకు రాకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శికి సూచించారు. అప్పటి నుంచి వాహనాలు లోపలకు రాకుండా మార్కెట్కు ఉన్న ఐదు గేట్ల ముందు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అదనంగా సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయడంతో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారింది. కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన నగర వాసులు వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఉదయం సడలింపు ఇవ్వాలి..

చిరువ్యాపారులు కూరగాయలు కొనుగోళ్ల కోసం వస్తున్న సమయంలో వాహనాలు లోపలకు రాకుండా గేట్ల ముందు బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో ఇబ్బందిగా మారిందని హోల్సేల్ వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు జోరుగా వ్యాపారం సా గుతుందని అదే సమయంలో ఆటోలను లోపలకి వచ్చేందుకు అనుమతించాలని వ్యాపారులు కోరుతున్నారు.

వ్యాపారానికి అవరోధం..

కూరగాయల మార్కెట్ చుట్టూ ఉన్న గేట్ల ఎదుట బారికేడ్లు, వాహనాలు అడ్డంగా పెట్టడంతో లోపల వ్యాపారం లేకుండా పోతోందని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో లోపలే కూరగాయలు విక్రయించాలని నిబంధన పెట్టిన అధికారులు బయట విచ్చలవిడిగా విక్రయిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. లోపలకు వాహనాలను అనుమతించకపోవడం వల్ల బయట విక్రయిస్తున్న వారి వద్దే కూరగాయలు కొనుగోలు చేస్తూ వినియోగదారులు అటునుంచి అటే వెళ్లి పోతున్నారని వ్యాపారులు తెలిపారు. ఇప్పటికైనా బయట అమ్మకాలను నిరోధించాలని చిరువ్యాపారులు డిమాండ్ చేశారు.

గిరాకీ లేదు..



గేటుకు అడ్డంగా వాహనాలు పెట్టి లోపలకు రానివ్వపోవడంతో గిరాకీ పడిపోయింది. బయటనే కొంటూ అటే వెళ్లిపోతున్నారు. బయట వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. తాము మాత్రం అద్దెలు కడుతూ కష్టాలు పడుతున్నాం.

– బొల్లం రాజు, కొత్తిమీర వ్యాపారి

బయట విక్రయాలను నియంత్రించాలి



మార్కెట్ బయట ఇష్టానుసారంగా కూరగాయలు అమ్ముతున్న వారితో లోపల ఉన్న వ్యాపారులు నష్టపోతున్నారు. బహిరంగంగా అమ్మకాలను కట్టడి చేయాలి. లోపలకు ఉదయం వేళల్లో ఆటోలు, రిక్షాలకు అనుమతి ఇవ్వాలి.

– జారతి శ్రీనివాస్, కమీషన్ వ్యాపారి

పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

వరంగల్ కలెక్టర్ సత్య శారద


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్: పంద్రాగస్టు వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో శుక్రవారం కలెక్టరేట్లో ఆమె సమీక్షించారు. ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, ఇతర అతిథులను ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన, సాధించిన ప్రగతిని చాటి చెప్పేలా ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువలా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారి వాసంతిని ఆదేశించారు. అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వివిధ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలని తెలిపారు. సమావేశంలో డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, డీఎంహెచ్ఓ వెంకటరమణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి సీడ్స్ కార్పొరేషన్ కృషి

● రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న అన్వేష్రెడ్డి

మడికొండ : రైతుల సంక్షేమానికి సీడ్స్ కార్పొరేషన్ కృషి చేస్తోందని రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మడికొండలోని తెలంగాణ సీడ్స్ కార్యాలయంలోని గోడౌన్లను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో అన్వేష్రెడ్డి మాట్లాడారు. సంస్థ నుంచి రైతులకు చెల్లించే నగదును ఇక నుంచి ఆలస్యం లేకుండా చూస్తానన్నారు. ప్రైవేట్ కంపెనీలు లాభాల కోసం పనిచేస్తాయని, కానీ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ రైతుల సంక్షేమానికి పని చేస్తోందన్నారు. సీజన్ను బట్టి విత్తనాలు అదే సీజన్లోనే తయారు చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలు ఇతర రైతులు సైతం కొనుగోలు చేసే విధంగా చూడాలని, సమష్టిగా కార్పొరేషన్ను అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ వినయ్, సీడ్స్ వరంగల్ జిల్లా రీజనల్ మేనేజర్ బయ్యా రఘు, నర్సంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, జనగామ జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, పల్లెపాటి రతన్, ప్రభాకర్గౌడ్, రంగు రంజిత్ కుమార్, అనిల్, రైతులు పాల్గొన్నారు.

'పొలం బాట'తో సత్ఫలితాలు

● ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి


సమీక్షలో మాట్లాడుతున్న సీఎండీ వరుణ్ రెడ్డి

హన్మకొండ : రైతుల సమస్యలు నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న పొలం బాట కార్యక్రమం సత్ఫలితాలిస్తోందని టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం హనుమకొండ సర్కిల్ ఎస్ఈ, ఆపరేషన్, ఎంఆర్టీ, డీఈలు, ఏడీఈలు, తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల నిర్వహణ విధిగా చేపట్టడం ద్వారా అంతరాయం, బ్రేక్ డౌన్స్ చాలా వరకు తగ్గుతాయన్నారు. ట్రాన్స్ఫార్మర్ల రిపేర్లు పెంచాలని, ఓవర్ లోడ్ భారం పడకుండా లాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకోవాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఏబీ స్విచ్లు ఆపరేట్ అయ్యేలా చూడాలన్నారు. వ్యవసాయ సర్వీస్ల రిలీజ్ వేగవంతం చేయాలని, కెపాసిటర్ బ్యాంకులు అమర్చుకోవడం ద్వారా కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి అధికారి, ఉద్యోగి నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, టి.మధుసూదన్, సీజీఎంలు కె.కిషన్, రవీంద్రనాథ్, అశోక్, హనుమకొండ ఎస్ఈ కె.వెంకటరమణ పాల్గొన్నారు.

'ఆదివాసీ' పరిశోధనలపై దృష్టి పెట్టాలి



మాట్లాడుతున్న పి.మల్లారెడ్డి


నృత్యం చేస్తున్న విద్యార్థులు

● కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 50 శాతం ఆదివాసీ ప్రాంతాలున్నాయని విద్యార్థులు వాటి పరిశోధనలపై దృష్టి సారించాలని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి సూచించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో క్యాంపస్లోని పరిపాలన భవనంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. సంపన్నమైది ఆదివాసీ సంస్కృతి అని అన్నారు. ములుగు జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. భిక్షపతి రావు మాట్లాడుతూ ఆదివాసీలు ఆరోగ్యం, విద్యపై శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యావంతులైన ఆదివాసీలు తమతమ ప్రాంతాల్లో అవగాహన కల్పించి చైతన్య పర్చాలన్నారు. కేయూ జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ 90 దేశాల్లో ఆదివాసీలున్నారని చెప్పారు. అటవీ సందపకు వారే రక్షకులు అన్నారు. విశ్రాంత అధ్యాపకుడు ఈసం సారయ్య దొర మాట్లాడుతూ.. ఆదివాసీ గోత్ర వ్యవస్థ, మూలాలను మరువొద్దన్నారు. అలాగే కేయూ మొదటి గేట్ నుంచి ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు డప్పుచప్పుల మధ్య నృత్యాలతో ర్యాలీగా వచ్చారు. తొలుత ఆదివాసీ పతాక ఆవిష్కరణ చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

భద్రకాళి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు


దేవాలయంలో భక్తుల రద్దీ


భద్రకాళి అమ్మవారు

హన్మకొండ కల్చరల్ : శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా శ్రీభద్రకాళి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వందలాది భక్తులు తరలి వచ్చారు. క్యూలో వచ్చి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ శేషుభారతి, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కూతురుతో కలిసి యువ జర్నలిస్ట్ బలవన్మరణం


తండ్రీకూతుళ్లు యుగంధర్రెడ్డి, ఆద్య (ఫైల్)

వరంగల్ క్రైం: ఓ యువ జర్నలిస్టు తన కూతురుతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హనుమకొండలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన గట్టిగొప్పుల యుగంధర్రెడ్డి అలియాస్ యోగి (36) పలు ఎలక్ట్రానిక్ మీడియాల్లో రిపోర్టర్గా పనిచేశాడు. హనుమకొండ నక్కలగుట్టలోని అద్దె ఇంట్లో ఉంటున్నారు. అతనికి తల్లి కృష్ణవేని, భార్య స్వప్న, కూతురు ఆద్య(10) ఉన్నారు. కూతురు స్థానిక ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది. సాయంత్రం పాఠశాల ముగిశాక కూతురును తీసుకుని ఏకశిలా పార్క్ సమీపంలోని తన కార్యాలయానికి వెళ్లాడు. ఏమైందో తెలియదు కానీ, కూతురు ఆద్య(10)ను ఫ్యాన్కు చీరతో ఉరేసి, తనూ ఫ్యాన్ కొక్కానికి ఉరేసుకున్నాడు. వ్యక్తిగత పనిపై ఓ ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్.. యోగి కార్యాలయానికి వెళ్లగా తలుపులు వేసి ఉన్నాయి. ఫోన్ చేయగా ఎంతకూ లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి మిగతా జర్నలిస్టులకు సమాచారం ఇచ్చారు. అందరూ కలిసి వెళ్లి బలవంతంగా తలుపులు తెరవగా తండ్రి,కూతురు వేలాడుతూ కనిపించారు. వెంటనే కిందికి దింపి చూడగా యోగి అప్పటికే చనిపోయాడు. ఆద్యకు పల్స్ ఉండడంతో సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు మృతదేహాలను సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి ఎంజీఎం మార్చురీకి తరలించారు. కాగా, యోగి.. కూతురుతో కలిసి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరావడం లేదు.

భార్యాభర్తలపై దాడి

● ప్రేమవివాహం చేసుకున్న జంట



ఖిలా వరంగల్: ప్రేమించి పెళ్లి చేసుకున్న జంటపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి 8 గంటలకు ఖిలా వరంగల్పెట్రోల్ పంపు సమీపాన రుద్రమాంబనగర్లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్ మిల్స్కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని 39వ డివిజన్ సాకరాశికుంటకు చెందిన సంగీత(24), కాశికుంటకు చెందిన ఎండీ అక్బర్ పాషా(27)లు ప్రేమించుకున్నారు. రెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. ఇరువురు కుటుంబ సభ్యులకు దూరంగా వరంగల్ 38వ డివిజన్ చింతల్ రోడ్డు రుద్రమాంబనగర్లో గది అద్దెకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి 8గంటల సమయంలో ఇంటి గేటు లోపల భార్యాభర్తలు కూర్చొని ముచ్చటిస్తున్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్లపై చేరుకుని దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. భార్యాభర్తలు చనిపోయి ఉంటారని భావించి తిరిగి బైక్లపై పరారయ్యారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న ఇద్దరిని స్థానికులు గమనించి 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. దాడికి మతాంతర వివాహ మే కారణమై ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మిల్స్కాలనీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు తెలిసింది.

జిల్లా సంక్షేమాధికారిగా రాజమణి


బాధ్యతలు స్వీకరిస్తున్న రాజమణి

కాజీపేట అర్బన్: హనుమకొండ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఎఫ్ఏసీగా (ఫుల్ అడిషనల్ చార్జ్) బి.రాజమణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా సీడీపీఓ, ఇన్చార్జ్ జిల్లా అధికారిగా విధులు నిర్వహించిన మధురిమ నర్సంపేటకు బదిలీ కాగా.. ఆమె స్థానంలో హుజూరాబాద్లో సీడీపీఓగా విధులు నిర్వర్తిస్తున్న రాజమణి హనుమకొండ ప్రాజెక్టుకు బదిలీపై వచ్చి, ఎఫ్ఏసీగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సిబ్బంది ఆమెకు పుష్పా గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

● బెయిల్ డబ్బుల కోసం చైన్ స్నాచింగ్
● వివరాలు వెల్లడించిన డీసీపీ షేక్ సలీమా


నిందితుల అరెస్టు చూపి వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ షేక్ సలీమా, పక్కన ఎస్సై, పోలీసులు

రామన్నపేట : గంజాయి కేసులో పట్టుబడి.. బెయిల్ కోసం నగదు చెల్లించేందుకు మళ్లీ చైన్ స్నాచింగ్కు పాల్పడిన అంతర్ రాష్ట్ర ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా పేర్కొన్నారు. శుక్రవారం మట్టెవాడ పోలీస్స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ నందిరాం నాయక్తో కలిసి వివరాలు వెల్లడించారు. కొన్ని రోజుల క్రితం వరంగల్ కొత్తవాడలోని మడేలయ్య గుడి ప్రాంతంలో ఓ మహిళ మెడలో నుంచి నిందితులు బైక్పై వచ్చి మెడలోని పుస్తెలతాడు (2 తులాలు) లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. కాగా సాంకేతిక పరిజ్ఞానం, స్థానికుల సమాచారంతో నిందితులను ములుగు క్రాస్ రోడ్డు వద్ద అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో భూపాలపల్లికి చెందిన బొలా అనిల్, మహ్మద్ బాసిత్, మహ్మద్ షారుఖ్ ఖాన్, మహ్మద్ షోయబ్ ఖాన్ను అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి రూ.1.50 లక్షల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భూపాలపల్లి , వైజాగ్ పోలీస్ స్టేషన్లలో గతంలో వీరిపై గంజాయి కేసులు, పరకాల పోలీస్ స్టేషన్లో చైన్ స్నాచింగ్ కేసు, ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్లో ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులు ఉన్నట్లు వివరించారు. నిందితులు భూపాలపల్లిలో గంజాయి కేసులో అరెస్టు అయి విడుదల కాగా, బెయిల్ డబ్బుల కోసం చైన్ స్నాచింగ్కు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. కాగా నిందితులకు ఆశ్రయం కల్పించిన ఎల్బీ కళాశాల విద్యార్థిని సైతం అదుపులోకి తీసుకోనున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంతో ప్రతిభ కనబర్చిన మట్టెవాడ ఇన్స్పెక్టర్ గోపి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య, భూపాలపల్లి ఇన్స్పెక్టర్ నరేష్, మట్టెవాడ ఎస్సై విఠల్, క్రైం పార్టీ పోలీస్ సిబ్బందిని డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

మొక్కలతోనే మానవ మనుగడ

● నగర మేయర్ గుండు సుధారాణి



మొక్క నాటుతున్న మేయర్, కలెక్టర్, పరకాల ఎమ్మెల్యే, తదితరులు

గీసుకొండ: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని మేయర్ గుండు సుధారాణి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ రెడ్డిపాలెం రుద్రమదేవి జంక్షన్ వద్ద మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. గ్రేటర్ పరిధిలో 11లక్షల మొక్కలు నాటేలా కార్యచరణ రూపొందించామని మేయర్ అన్నారు. కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ.. నాటిన మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కార్పొరేటర్ మనోహర్, బల్దియా హార్టీకల్చర్ ఆఫీసర్ రమేశ్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేశ్, సిటీ ప్లానర్ శైలజ, అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, డీఈఓ వాసంతి, పాఠశాల విద్యార్థులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఆదివాసీ సంప్రదాయం.. ప్రత్యేకం

కొమ్ము వేషధారణలో కలెక్టర్ దివాకర టీఎస్, పీఓ చిత్రమిశ్రా



సంప్రదాయ వేషధారణలో ప్రదర్శనలో పాల్గొన్న ఆదివాసీలు



ములుగు జిల్లా ఏటూరునాగారంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండు నుంచి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీలు డోలు వాయిస్తూ కొమ్ము బూర, సంప్రదాయ వేషధారణలతో ర్యాలీలో పాల్గొన్నారు. కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఆదివాసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

– ఏటూరునాగారం